యాదగిరిగుట్ట పట్టణంలో కురుస్తున్న వర్షం

యాదగిరిగుట్టలో భారీ వర్షం

యాదగిరిగుట్ట, మే 21 : యాదగిరిగుట్ట పట్టణంలో బుధవారం భారీ వర్షం కురిసింది. సుమారు 3 గంటల పాటు ఈదురుగాలులతో కూడిన వర్షం కురువడంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. పట్టణంతో పాటు గ్రామాల్లో కురిసిన వర్షానికి వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. కొద్దిరోజులుగా భానుడి తాపానికి ఇబ్బందులు పడ్డ ప్రజలు వర్షం కురువడంతో చల్లదనానికి ఉపశమనం పొందారు. పలుమార్లు విద్యుత్‌కు అంతరాయం కలిగింది.

సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ రమేశ్‌కుమార్

అసాంఘిక కార్యకలాపాలకు సహకరిస్తే కఠిన చర్యలు

- గుట్ట లాడ్జీ నిర్వాహకులకు ఏసీపీ, సీఐ వార్నింగ్

యాదగిరిగుట్ట, మే 21 : అసాంఘిక కార్యకలాపాలకు సహకరిస్తే కఠిన చర్యలు తప్పవని, అవసరమైతే కేసులు నమోదు చేసి లాడ్జీలను సీజ్ చేస్తామని ఏసీపీ రమేశ్‌కుమార్, సీఐ భాస్కర్ నిర్వహకులను హెచ్చరించారు. పట్టణంలోని లాడ్జీ నిర్వాహకులతో బుధవారం సమావేశం ఏర్పాటు చేసి సలహాలు, సూచనలు చేశారు. లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంతమంతా ఆధ్యాత్మికతతో కొనసాగేలా చూడాలని సూచించారు. ఆలయ పవిత్రతను కాపాడాలని, లాడ్జీలను అద్దెకు ఇచ్చేవారి గుర్తింపు కార్డు, పూర్తి వివరాలు సేకరించాలని చెప్పారు. గంజాయి, మత్తు పదార్థాలు విక్రయిస్తున్న వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అనుమానితుల సమాచారం ఎప్పటికప్పుడు పోలీస్ స్టేషన్‌లో తెలియ జేయాలని చెప్పారు.

సమావేశంలో మాట్లాడుతున్న క్రికెట్ అసోసియేషన్ ఉమ్మడి నల్లగొండ జిల్లా సెక్రటరీ అమీన్‌బాబా

క్రీడలతో మనోధైర్యం - అమీన్‌బాబా

భువనగిరి అర్బన్, మే 21: క్రీడలతో యువతలో మనో ధైర్యం పెరుగుతుందని క్రికెట్ అసోసియేషన్ ఉమ్మడి నల్లగొండ జిల్లా సెక్రటరీ అమీన్‌బాబా అన్నారు. పట్టణంలోని ఎస్ఎల్ ఎన్ఎస్ కళాశాలలో డిస్ట్రిక్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు కొనసాగుతుండగా బుధవారం ఆయన సందర్శించి మాట్లాడారు. ఈ క్రికెట్ పోటీలను హైదరాబాద్, ఉమ్మడి నల్లగొండ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని, పోటీలకు వచ్చిన జట్లు పట్టుదలతో ఆడి విజేతలుగా గెలుపొందాలని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఏవీ.కిరణ్‌కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ రత్నపురం బలరాం, క్రికెట్ అసోసియేషన్ ఇన్‌చార్జిలు రావుల సతీశ్, ఆబోతుల కేతన్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT AT MALKAJGIRI
I.A.No. 264 OF 2024
IN
OS No. 60 OF 2024

Between:
Smt E.Nalini Kumari & (08) others ...Petitioners/Plaintiffs
AND
Sri Cheedella Ramulu & (9) Others ...Respondents/Defendants

To
1) Sri Cheedella Srinivasa Murthy S/o late Cheedella Raghava Shastry Aged about: 61 years, Occ: Advocate, R/o H No 2-1-288, Flat No 103, Jwalakishan Residency, Nallakunta, Hyderabad-500 044, 2) Sri Cheruku Balraju S/o late Cheruku Kistaiah Aged about 53 years, Occ: Agriculture, R/o H.No. 4-18, Gandhi Chourastha, Yenkiryal Village, Bibinagar Mandal, Yadadri-Bhuvanagiri Dist-508 126, 3) Sri Cheruku Kadaiah S/o late Cheruku Kistaiah Aged about 48 years, Occ: Agriculture, R/o H.No. 4-19, Gandhi Chourastha, Yenkiryal Village, Bibinagar Mandal, Yadadri-Bhuvanagiri Dist-508 126. ...Respondent No. 8, 9 & 10

NOTICE

The Petitioners above named have filed an IA No 264 of 2024 under Order XXXIX Rule 1 & 2 CPC seeking 'Ad-Interim' Injunction retraining the respondents not to create third party charge or alienation the petition schedule properties in favour of the third parties. The Hon'ble Court directed to issue notice to you (respondent No 8, 9 & 10) and posted the matter to 11.06.2025 for your appearance. You are required to attend the Hon'ble Court on 11.06.2025 on 10:30 A.M., either in person or through your counsel, failing which the matter will be decided ex-parte in your absence.

Sd/- G.PURSHOTHAM RAO, ADVOCATE
SRI SRIVARI LOGILI
12-11-1321, Warasiguda,
Secunderabad -500 061, Telangana,
Mobile No. 9866206503
//BY ORDERS OF THE COURT//

ఆంజనేయులును సన్మానిస్తున్న బాలరాజు

తాసీల్దార్‌కు సన్మానం

ఆలేరు టౌన్, మే 21 : ఆలేరు నూతన తాసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన ఆంజనేయులును తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి బాలరాజు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. పింఛన్‌దారులకు సంబంధించిన సమస్యలు ఏమైనా కార్యాలయానికి వస్తే త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.

మోత్కూరులో గుర్తు తెలియని మృతదేహం

మోత్కూరు, మే 21 : మున్సిపాలిటీ కేంద్రంలో బుధవారం గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం లభ్యమైంది. పట్టణంలోని బస్టాండ్ సమీపంలో గుర్తు తెలియని మృత దేహాన్ని స్థానికుల గుర్తించి పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్ఐ నాగరాజు మృత దేహానికి పంచనామా నిర్వహించేందుకు రామన్నపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. గత కొంత కాలంగా మోత్కూరు పట్టణంలో షాపుల వద్ద వ్యక్తి భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నాడని, తనది ఆత్మకూరు(ఎం) అని చెప్పేవాడని స్థానికులు తెలిపారు. ఎండ తీవ్రత, అనారోగ్యంతో అస్వస్థతకు గురై మృతి చెందినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT AT MALKAJGIRI
OS No. 60 OF 2024

Between:
Smt E.Nalini Kumari & (08) others ...Plaintiffs
AND
Sri Cheedella Ramulu & (9) Others ...Defendants

To
1) Sri Cheedella Srinivasa Murthy S/o late Cheedella Raghava Shastry Aged about: 61 years, Occ: Advocate, R/o H No 2-1-288, Flat No 103, Jwalakishan Residency, Nallakunta, Hyderabad-500 044, 2) Sri Cheruku Balraju S/o late Cheruku Kistaiah Aged about 53 years, Occ: Agriculture, R/o H.No. 4-18, Gandhi Chourastha, Yenkiryal Village, Bibinagar Mandal, Yadadri-Bhuvanagiri Dist-508 126, 3) Sri Cheruku Kadaiah S/o late Cheruku Kistaiah Aged about 48 years, Occ: Agriculture, R/o H.No. 4-19, Gandhi Chourastha, Yenkiryal Village, Bibinagar Mandal, Yadadri-Bhuvanagiri Dist-508 126. ...Defendant No. 8, 9 & 10

NOTICE

The Plaintiffs above named have filed a suit OS No. 60 of 2024 for partition and separate possession against the defendants, on the file of Principal District Judge, Medchal-Malkajgiri District at Kushaiguda. The Hon'ble Court directed to issue notice to you (defendant No 8, 9 & 10) and posted the matter to 11.06.2025 for your appearance. You are required to attend the Hon'ble Court on 11.06.2025 on 10: 30 A.M, either in person or through your counsel, failing which the matter will be decided ex-parte in your absence.

Sd/- G.PURSHOTHAM RAO, ADVOCATE
SRI SRIVARI LOGILI
12-11-1321, Warasiguda,
Secunderabad -500 061, Telangana,
Mobile No. 9866206503
//BY ORDERS OF THE COURT//

గ్రామ పాలన అధికారుల పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేయాలి

- కలెక్టర్ హనుమంతరావు

పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ హనుమంతరావు

భువనగిరికలెక్టరేట్, మే 21 : ఈ నెల 25న జరుగబోయే గ్రామ పాలన అధికారుల రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. భువనగిరి పట్టణ పరిధిలోని వెన్నెల కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ పరిశీలించి మాట్లాడారు. ఎలక్ట్రిసిటీ, తాగునీరు, ఇతర మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఎక్కడా కూడా కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి తప్పులకు అవకాశం ఇవ్వకుండా, ప్రశాంత వాతావరణంలో పక్కాగా పరీక్షలు జరిపించాలన్నారు. ఆయన వెంట భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి, కలెక్టరేట్ ఏఓ జగన్మోహన్‌ప్రసాద్ అధికారులు ఉన్నారు.

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్

రైతులు అధికారుల సలహాలు పాటించాలి

- జిల్లా వ్యవసాయాధికారి గోపాల్

భువనగిరికలెక్టరేట్, మే 21 : రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు, సూచనలు పాటించి అధిక దిగుబడులు పొంది ఆర్థికంగా ఎదుగాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్ అన్నారు. ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని అనాజిపురం రైతు వేదికలో నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రైతులు సమగ్ర ఎరువుల యాజమాన్యాన్ని పాటించి అధిక దిగుబడి సాధించాలని సూచించారు. పంటలకు రసాయనిక ఎరువులను విచక్షణా రహితంగా వాడుతున్నారని, దీనివల్ల భూసారం పూర్తిగా దెబ్బతింటుందని చెప్పారు. ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం పరిశోధన, విస్తరణ సంఘం సభ్యులు మంతపురి యాదగిరి మాట్లాడుతూ యూరియాను అధికంగా వాడడం వల్ల పంటల్లో చీడపీడలు అధికంగా ఆశిస్తాయన్నారు. తద్వార సస్యరక్షణ ఖర్చు, పెట్టుబడి పెరిగి రాబడి తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి. అనిల్‌కుమార్, మండల ఉద్యాన శాఖాధికారి మాధవి, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు బి. రాజా, మధుశేఖర్, భూగర్భ నీటి విభాగం ఇంజినీర్ అశ్విత్, వ్యవసాయ విస్తరణాధికారి ప్రసన్న, అభ్యుదయ రైతులు కంచి మల్లయ్య, సిద్ధారెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వాతి రైతులు పాల్గొన్నారు.

వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు పాటించాలి : ఏడీఏ

సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ శాంతి నిర్మల

బొమ్మలరామారం, మే 21 : వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించడానికి రైతులు ఆధునిక పద్ధతులను పాటించాలని యాదగిరిగుట్ట ఏడీఏ శాంతి నిర్మల అన్నారు. రైతుల ముంగింట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో బుధవారం రైతులకు ఆమె అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తక్కువ యూరియా వాడకం, సాగు ఖర్చు తగ్గింపు, నేల సారం కాపాడటం, రసీదులు భద్రపర్చడం, నష్టపరిహారం పొందడం, పంటమార్పిడి, చెట్లను పెంచడం వంటి విషయాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గూదె బాలనర్సిం, ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు భారతి, పూజ, ఏఓ దుర్గేశ్వరి, ఏఈఓ వెంకటేశ్, రైతులు గురువారెడ్డి, నర్సింహ, వీరేశం, దేవేందర్‌రెడ్డి, ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

బైరాంనగరంలో రైతు గుర్తింపు కార్డుపై అవగాహన కల్పిస్తున్న ఏఈఓ శివకుమార్

గుర్తింపు కార్డుకు రైతులు దరఖాస్తు చేసుకోవాలి : ఏఈఓ

ఆలేరురూరల్, మే 21 : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ పథకంలో భాగంగా ఆగ్రిస్టాక్ పేరుతో రైతులకు గుర్తింపుకార్డులు అందజేస్తుందని ఏఈఓ శివకుమార్ అన్నారు. మండలంలోని బైరాంనగరం, కొలనుపాకలో రైతులకు బుధవారం ఈ మేరకు అవగాహన కల్పించారు. రెవెన్యూ పట్టాపాస్‌బుక్ కలిగిన ప్రతిరైతు గుర్తింపు కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దీనికోసం తప్పని సరిగా ఆధార్‌కార్డుకు ఫోన్ నంబర్ లింక్ చేసుకోవాలని సూచించారు.

ఉపాధ్యాయులు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి : ఎంఈఓ

శిక్షణలో మాట్లాడుతున్న ఎంఈఓ ఎర్ర లక్ష్మి

ఆలేరు టౌన్, మే 21 : ఉపాధ్యాయులు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఎంఈఓ ఎర్ర లక్ష్మి సూచించారు. మండల స్థాయి వృత్యంతర శిక్షణలో భాగంగా పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం రెండో రోజు ఆమె మాట్లాడారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా, విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధన అందించాలని చెప్పారు. పరిసరాల విజ్ఞానం, ఇంగ్లీష్‌పై శిక్షణ తరగతులు నిర్వహించారు. మండల స్థాయి ఆర్పీలుగా తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, చిట్టిబాబు, దశమంతరెడ్డి, సురేశ్, సతీశ్, నరేశ్ వ్యవహరిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎంఐఎస్, ఎల్డీఏ, సీఆర్పీలు పాల్గొన్నారు.

సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు

మోత్కూరు, మే 21 : సరైన పత్రాలు లేకుండా వాహనాలను నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ డి.నాగరాజు అన్నారు. పట్టణంలో బుధవారం సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేశారు. కార్యక్రమంలో పీఎస్ఐ నోయల్‌రాజు, హెడ్‌కానిస్టేబుల్ నర్సింహ, శ్రీను, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

జనార్దన్ వర్ధంతి

భూదాన్‌పోచంపల్లి, మే 21 : పట్టణ కేంద్రంలో ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకుడు జలగం జనార్దన్ అలియాస్ జన్ను వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీవైఎల్ పోచంపల్లి పట్టణ కార్యదర్శి పగడాల శివ, నాయకులు పోతగల నరసింహ, గోరుగంటి ముత్యాలు, సుధాకర్, సతీశ్ పాల్గొన్నారు.

ఏడుగురు రిమాండ్

ఆత్మకూరు(ఎం), మే 21 : మండలంలోని మొరిపిరాల గ్రామానికి చెందిన ఏడుగురు వ్యక్తులను రిమాండ్ చేసినట్లు ఏసీపీ పి. మధుసూదన్‌రెడ్డి బుధవారం విలేకరులకు చెప్పారు. ఈ నెల 18న మొరిపిరాల గ్రామానికి చెందిన కటిక సంధ్య మండల కేంద్రంలోని వ్యవసాయ భావిలో పడి ఆత్మహత్య చేసుకున్న ఘటనకు వీరిని కారకులుగా గుర్తించి రిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు. వారిలో సంధ్య భర్త కటికె కృష్ణ, తల్లి మారెమ్మ, తండ్రి రాములుతో పాటు శివగణేశ్, శ్రీను, రమ్య, వాణి ఉన్నట్లు చెప్పారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీఐ ఎం.రమేశ్

వాహనాల తనిఖీల్లో రౌడీ షీటర్ అరెస్ట్

భువనగిరి అర్బన్, మే 21 : పట్టణ పరిధిలో వాహనాలు తనిఖీ చేస్తుండగా రౌడీ షీటర్‌ను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపినట్లు బుధవారం సీఐ ఎం.రమేశ్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాలు.. ఈ నెల 20న పోలీసులు పట్టణ పరిధిలోని పెద్ద చెరువుకట్ట వద్ద వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఈ క్రమంలో హైదరాబాద్ నుంచి బైక్‌పై భువనగిరికి వస్తున్న వ్యక్తి వాహనాన్ని ఆపి విచారించగా పొంతనలేని సమాధానం చెప్తున్నాడు. అదీకాక లైసెన్స్, వాహన పేపర్లు లేకపోవడంతో అరెస్టు చేసి అతడి వద్దనున్న బ్యాగును తనిఖీ చేశారు. విచారణలో భాగంగా భువనగిరి పట్టణంలోని తారకరామనగర్‌కు చెందిన బాబుమియాగా ఆ వ్యక్తిని గుర్తించారు. గతంలో డ్రైవర్‌గా విధులు నిర్వహించే వాడని, అతడిపై రౌడీ షీటర్‌గా కేసు నమోదై ఉందని, ప్రస్తుతం హైదరాబాద్‌లోని ముసారంబాగ్‌లో ఉంటూ ఓ హోటల్‌లో పనిచేస్తున్నట్లు తెలిపారు. కాగా అతడి వద్దనున్న బ్యాగులో పొడవైన కత్తి 1, 1 బ్లేడ్, 2 నల్లని టాయ్ పిస్టల్స్, 1 సౌండ్ కార్క్ టాయ్ గన్, 11 పెల్లెట్స్ ఉన్నాయి. పట్టణంలోని ఒక వ్యక్తిని టాయ్ పిస్టల్‌తో బెదిరించి డబ్బు వసూలు చేయాలని పథకం వేసినట్లు విచారణలో అంగీకరించాడు. ఈ ప్రణాళికలో భాగంగా హైదరాబాద్‌లోని మొహంజాహి మార్కెట్ నుంచి పిస్టల్‌తో పాటు 11 పెల్లెట్లు, అంబర్‌పేట్‌లోని 6 నంబర్ ప్రాంతంలో పొడవైన కత్తిని కొనుగోలు చేసి తీసుకొస్తున్నట్లు చెప్పాడు. ఇతరులను బెదిరించి డబ్బు వసూలు చేసే ఉద్దేశంతోనే బ్యాగులో ఆయుధాలను తీసుకొని వస్తున్నట్లు ఒప్పుకున్నాడు. అతడి వద్ద నుంచి ఆయా ఆయుధాలు, బైక్, స్మార్ట్ ఫోన్ స్వాధీనం చేసుకొని నిందితుడిని జ్యుడీషియల్ రిమాండ్ కోసం కోర్టుకు పంపినట్లు సీఐ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు ఎన్.లక్ష్మీనారాయణ, బి.కుమారస్వామి పాల్గొన్నారు.

జీలుగు విత్తనాలను పంపిణీ చేస్తున్న ఏపీసీఎస్, మార్కెట్ కమిటీ చైర్మన్లు

'జీలుగు విత్తనాల రాయితీని సద్వినియోగం చేసుకోవాలి'

చౌటుప్పల్, మే 21 : జీలుగు విత్తనాలపై 50శాతం రాయితీని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్యఅన్నారు. చౌటుప్పల్ పీఏసీఎస్ సహకారంతో జీలుగు విత్తనాల పంపిణీని బుధవారం వారు ప్రారంభించి మాట్లాడారు. ఈ విత్తనాలు పచ్చిరొట్ట ఎరువులాగా పనిచేస్తుందన్నారు. జీలుగు వేసిన 40 రోజుల తర్వాత పూత వచ్చే దశలో కలియదున్నాలని పేర్కొన్నారు. దీంతో పంటకు అవసరమైన నత్రజని అందుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఏఓ ముత్యాల నాగరాజు, పీఏసీ మెంబర్ చెన్నగోని అంజయ్య గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ చప్పిడి సంజీవరెడ్డి, పీఏసీఎస్ సీఓ రమేశ్, నాయకులు చీర్క సంజీవరెడ్డి, ఎస్.రఘునందన్ రెడ్డి, బి.యుద్ధంరెడ్డి, ఎస్.మల్లారెడ్డి పాల్గొన్నారు.

అందుబాటులో జీలుగు విత్తనాలు

రామన్నపేట : మండల కేంద్రంలోని పీఏసీఎస్ కేంద్రంలో పచ్చిరొట్టె ఎరువుల కింద జీలుగు, జనుము అందుబాటులో ఉన్నాయని సంఘం చైర్మన్ నంధ్యాల భిక్షంరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్సిడీ పోను జీలుగ విత్తనాలు 30 కిలోలు 2137 రూపాయలు, జనుము 40 కిలోలకు 2510 రూపాయలకు విక్రయిస్తున్నట్లు చెప్పారు. రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వలిగొండ: వర్కట్‌పల్లిలో బస్తాలను మిల్లులకు తరలించాలని అధికారులకు సూచిస్తున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి

ధాన్యం బస్తాలను వెంటనే మిల్లులకు తరలించాలి

- అదనపు కలెక్టర్ వీరారెడ్డి

వలిగొండ, మే 21 : ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన బస్తాలను వెంటనే మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు అదనపు కలెక్టర్ వీరారెడ్డి సూచించారు. మండలంలోని వర్కట్‌పల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తూకం వేసిన ధాన్యం బస్తాలను అకాల వర్షాలకు తడువకుండా టార్పాలిన్లతో కప్పాలని రైతులకు సూచించారు. మండలంలోని సంగెం, గోకారం, నాగారం, వెల్వర్తి గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో లారీల కొరతతో తూకం వేసిన బస్తాలను మిల్లులకు తరలించక పోవడంతో వర్షానికి ధాన్యం తడిసి పోయిందని, ప్రతీ బస్తాను మిల్లుకు తరలించి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ హరికృష్ణ, తాసీల్దార్ ధశరథనాయక్ పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందుల్లేకుండా ధాన్యం సేకరించాలి

భూదాన్‌పోచంపల్లి : రైతులకు ఇబ్బందులు కలుగకుండా ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. మండలంలోని జూలూరు గ్రామంలో బుధవారం ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లోని ప్రతీ గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఈనెల 31లోగా కొనుగోళ్లు పూర్తి చేస్తామని, ఇప్పటికే 470 కోట్లు రైతుల ఖాతాలో జమ చేసినట్లు చెప్పారు. ఆయన వెంట తాసీల్దార్ పి.శ్రీనివాస్‌రెడ్డి, ఆర్ఐ గుత్తా వెంకట్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న రిజర్వ్ బ్యాంక్ ఏజీఎం లక్ష్మీ శ్రావ్య

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- రిజర్వ్ బ్యాంక్ ఏజీఎం లక్ష్మీ శ్రావ్య

భూదాన్‌పోచంపల్లి, మే 21 : ప్రభుత్వ పథకాలను చేనేత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని రిజర్వ్ బ్యాంక్ ఏజీఎం లక్ష్మీ శ్రావ్య అన్నారు. పట్టణ కేంద్రంలోని పోచంపల్లి చేనేత సహకార సంఘ భవన్‌లో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంపై బుధవారం జరిగిన అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పొదుపు, ముద్ర, రుణాలు, ఇన్సూరెన్స్, భీమా, బ్యాంక్ స్కీములు గురించి కార్మికులకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్యాంకింగ్ సేవలను వినియోగించుకోవాలన్నారు. రుణాలు తీసుకొని సకాలంలో చెల్లించి బ్యాంకు అభివృద్ధికి సహకరించాలని కోరారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు పలు పథకాలు ప్రవేశపెడుతున్నాయని, వాటిని వినియోగించుకొని జీవన ప్రమాణాలు మెరుగు పర్చుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా చేనేత శాఖ ఏడీ శ్రీనివాస్‌రావు, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ శివరామకృష్ణ, చేనేత జౌళీ శాఖ డీఓ రాజేశ్వర్‌రెడ్డి, కెనరా బ్యాంక్ మేనేజర్ రాఘవేందర్, చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, నాయకులు చింతకింది రమేశ్, చిక్క కృష్ణ, మంగళపల్లి శ్రీహరి, బొమ్మ హరిశంకర్, కటకం శ్యామ్ సుందర్, ప్రవీణ్, గంజి కృష్ణ, దయానంద్, కిషన్, ప్రహ్లాద్, శ్రీను, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు పథకాలు అమలు చేయాలి : లక్ష్మీనర్సయ్య

కార్యక్రమంలో మాట్లాడుతున్న చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాసికంటి లక్ష్మీనర్సయ్య

భువనగిరి అర్బన్, మే 21: రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాసికంటి లక్ష్మీనర్సయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం చేనేత కార్మికులకు నిరంతరం పని కల్పించి గిట్టుబాటు కూలీ ఇవ్వాలన్నారు. ఈనెల 26న హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్‌లో గల మగ్గం భవన్‌లో చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నామని, ఈ సమావేశానికి సీపీఐ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ కూనంనేని సాంబశివరావు, నెల్లికంటి సత్యంతో పాటు వివిధ చేనేత సంఘాల నాయకులు పాల్గొంటారన్నారు. కార్మికులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. రౌండ్ టేబుల్ సమావేశంలో చేనేత సహకార సంఘాల, టెస్కో ఎన్నికలు నిర్వహించాలని, సహకార సంఘాలకు రుణమాఫీ తదితర అంశాలపై చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. చేనేతల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్, జిల్లా అధ్యక్షుడు కస్తూరి భిక్షపతి, నాయకులు కూరపాటి అంజయ్య, అంబటి యాదగిరి, ఎలగందుల ప్రభాకర్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ఆర్థికసాయం అందిస్తున్న బోధిధర్మ యోగా అసోసియేషన్ ప్రతినిధులు

భూదాన్‌పోచంపల్లి, మే 21 : అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందుతూ ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్న యువతి చేరాల హిందూజకు పట్టణానికి చెందిన బోధి ధర్మ యోగా హెల్త్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్య ఖర్చుల నిమిత్తం బుధవారం రూ.10వేలు ఆర్థికసాయాన్ని అందించారు. సంస్థ అధ్యక్షుడు సీత భాస్కర్, శిక్షకురాలు కొయ్యడ సంధ్య, ఉపాధ్